క్లుప్తంగా

బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నెల్లూరు(బృందావనం): నూతన సంవత్సరానికి సంబంధించిన బ్రహ్మకుమారీస్ క్యాలెండర్‌ను నెల్లూరు ఇన్‌చార్జి ప్రసన్న ఆవిష్కరించారు. వేదాయపాళెంలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజానికి అవసరమైన ఎన్నో విషయాలతో క్యాలెండర్‌ను రూపొందించామని తెలిపారు. రచయితల సంఘ జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ పాల్గొన్నారు.

సంగీత విభావరి రేపు



నెల్లూరు(బృందావనం): ఘంటసాల జయంతిని పురస్కరించుకొని మనసున మనసై పేరిట సంగీత విభావరిని నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించనున్నామని సంకీర్తన కళాసమితి సంస్థ గౌరవాధ్యక్షుడు కృష్ణమోహన్ పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను రామ్‌జీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దొడ్ల డెయిరీ సంస్థ చైర్మన్ దొడ్ల శేషారెడ్డికి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేసి సత్కరించనున్నామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కనకరాజు, కార్యదర్శి ప్రసాద్‌బాబు, కోశాధికారి రమాదేవి, రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులకు అభినందన

నెల్లూరు రూరల్: సౌత్‌మోపూరులోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాలలో శుక్రవారం అభినందించారు. మదనపల్లిలో ఈ నెల 11 నుంచి నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. ప్రధానోపాధ్యాయుడు అన్వర్‌హుస్సేన్, పీడీ నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రైయినీ కలెక్టర్‌కు అభినందన



నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థలో శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైయినీ కలెక్టర్ సంజనాసిన్హాకు అభినందన కార్యక్రమాన్ని నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వికాస్ మర్మత్ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు. అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవీకుమారి, ఎంహెచ్‌ఓ వెంకటరమణ, ఎస్‌ఈ సంపత్‌కుమార్, మేనేజర్ ఇనాయతుల్లా, టీపీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లపై ఉందని ఎంపీ, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని తన నివాసంలో నియోజకవర్గంలోని సోషల్ మీడియా సభ్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాకు పార్టీ నేతలు, కార్యకర్తలు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులను ఆదుకోవాలని వినతి



జేసీకి వినతిపత్రమిస్తున్న సీపీఎం నేతలు

నెల్లూరు (దర్గామిట్ట): మిచాంగ్ తుఫాన్ కారణంగా జిల్లాలో నష్టపోయిన వారిని ఆదుకోవాలని సీపీఎం నేతలు కోరారు. ఈ మేరకు జేసీ కూర్మనాథ్‌కు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. నష్ట అంచనాలను రూపొందించి రైతులకు పరిహారాన్ని అందజేయాలని కోరారు. దెబ్బతిన్న రోడ్లను బాగు చేయించాలని విజ్ఞప్తి చేశారు. నేతలు మూలం సురేష్, చంద్ర రాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

‘నలంద’లో కొమ్మినేని శ్రీనివాసరావు



నెల్లూరు (టౌన్): బాలాజీనగర్‌లోని నలంద స్కూల్‌ను ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. మోటివేషన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో విద్యార్థులకు పలు విషయాలను తెలియజేశారు. మోటివేటర్స్ రమేష్‌బాబు, రామ్‌జీ, స్కూల్ చైర్మన్ మజహర్, డైరెక్టర్లు వసీమ్, ఫహీమ్, ప్రిన్సిపల్ లక్ష్మీదివ్య, ప్రధానోపాధ్యాయులు హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



చెక్కును అందజేస్తున్న సాంబశివారెడ్డి

నెల్లూరు(పొగతోట): డీఆర్‌డీఏలో ముత్తుకూరు మండల సీసీగా పనిచేస్తూ మరణించిన చంద్రశేఖర్ కుటుంబానికి ఆ శాఖ ఉద్యోగులు అండగా నిలిచారు. తమ ఒక రోజు వేతనం రూ.414973ను కుటుంబానికి ఆర్థిక సాయంగా అందించారు. దీనికి సంబంధించిన చెక్కును డీఆర్డీఏ కార్యాలయంలో పీడీ సాంబశివారెడ్డి శుక్రవారం అందజేశారు. ఏపీడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

వన భోజనాలు రేపు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న నేతలు

నెల్లూరు (వేదాయపాళెం): గొలగమూడిలోని ఫన్ పార్క్ కల్యాణ మండపంలో కార్తీక మాస వన భోజనాలను ఆదివారం నిర్వహించనున్నామని నెల్లూరు జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షుడు దద్దోలు రమణయ్యగౌడ్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను దర్గామిట్టలోని కిలారి తిరుపతినాయుడు కల్యాణ మండపంలో శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయనున్నామని చెప్పారు. జిల్లాలోని గౌడ సంఘీయులు తమ కుటుంబసభ్యులతో హాజరుకావాలని కోరారు. గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుళ్లూరు మల్లికార్జున్, రాజారావ్, అసోసియేట్ ప్రెసిడెంట్ దద్దోలు చక్రపాణి, అన్నం దయాకర్, బుర్రా వెంకటేశ్వర్లు, ఉదయగిరి శ్రీనివాసులు, తిరుపతి పాల్గొన్నారు.

సహాయక చర్యలపై సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న కూర్మనాథ్

నెల్లూరు(దర్గామిట్ట): మిచాంగ్ తుఫాన్‌తో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో వరద నష్ట సహాయక చర్యలపై జేసీ కూర్మనాథ్ శుక్రవారం సమీక్షించారు. కలెక్టరేట్లోని తన చాంబర్‌లో నిర్వహించిన సమీక్షకు కమిషనర్ వికాస్ మర్మత్, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడారు. బాధితులకు నష్ట పరిహారాన్ని సత్వరమే అందజేయాలని, పంట నష్టంపై సమగ్ర సర్వేను నిర్వహించాలని సూచించారు. రూరల్ తహసీల్దార్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి సత్కారం



నెల్లూరు(సెంట్రల్): తుఫాన్ నేపథ్యంలో నిలిచిన విద్యుత్ సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించిన ఏఈలు, లైన్‌మెన్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 28వ డివిజన్ నేత నెల్లూరు మదన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సత్కరించారు. వీరికి అభినందనలను తెలియజేశారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనాలివ్వరూ..



డీఆర్వోకు వినతిపత్రమిస్తున్న ఆశ కార్యకర్తలు

నెల్లూరు(దర్గామిట్ట): ఆశ వర్కర్లకు కనీస వేతనాలను అందజేయాలని ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ నేతలు కోరారు. ఈ మేరకు డీఆర్వో లవన్నకు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశ కార్యకర్తలుగా మార్చాలని కోరారు. అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

ఘన సన్మానం



నెల్లూరు(బృందావనం): మాగుంట లేఅవుట్లోని ఉసిరి చెట్టు కింద కార్తీక మాస వన భోజన కార్యక్రమాన్ని నవ్యాంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఫిలిప్పీన్స్‌లో ఇటీవల నిర్వహించిన ఆసియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో పతకాలు సాధించిన గూడూరు డీఆర్‌డబ్ల్యూ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సుహాసినిని సత్కరించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి పాతూరు అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు గోవిందరాజు సుభద్రాదేవి, చేజర్ల వినయ, అరుణ, నజ్మా, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు కోర్టు విధుల బహిష్కరణ



నెల్లూరు(లీగల్): ఏపీ భూ హక్కు చట్టం – 23ను రద్దు చేయాలని కోరుతూ కోర్టు విధులను న్యాయవాదులు నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బహిష్కరించారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణంలో నిరసన చేపట్టారు. రంగారావు, బాలసుబ్రహ్మణ్యం, రమేష్, హరనాథ్, దుర్గాప్రసాద్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రితో ఏపీ సీడ్స్ ఎండీ భేటీ



నెల్లూరు(సెంట్రల్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏపీ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శేఖర్‌బాబు నెల్లూరులో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు పంపిణీ చేస్తున్న విత్తనాలపై చర్చించారు.

స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(బృందావనం): జిల్లాలో ప్రతిభ గల నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను అందజేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పేద బ్రాహ్మణ ఉన్నత విద్యా సహాయక ట్రస్ట్ నిర్వాహకులు నాగదేవీప్రసాద్, వరప్రసాద్, వెంకటసతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల డిగ్రీ (ప్రథమ, ద్వితీయ), బీటెక్ (ప్రథమ, ద్వితీయ, తృతీయ), పీజీ చదువుతున్న విద్యార్థులు తమ దరఖాస్తులను డిసెంబర్ 20లోపు అందజేయాలని కోరారు. వివరాలకు 94401 64423, 98815 99663 నంబర్లను సంప్రదించాలని సూచించారు.





మర్యాదపూర్వకంగా..

మిచాంగ్ తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు గానూ ఏరియల్ సర్వేలో భాగంగా వాకాడు మండలం పాపిరెడ్డిపాళేనికి వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

– నెల్లూరు(టౌన్) / నెల్లూరు(సెంట్రల్)

సచివాలయాల్లో తనిఖీలు



మాట్లాడుతున్న వికాస్ మర్మత్

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ పరిధిలోని 24 / 1, 2, 3, 4 బర్రెలవీధి, కనుపర్తిపాడు, కల్లూరుపల్లి, శ్రీలంక కాలనీ 1, 2 వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఇన్‌స్పెక్షన్, స్పందన, హాజరు రిజిస్టర్లు, నోటీస్ బోర్డుతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సేవలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం.. ఆంధ్రా పోటీల్లో ఎక్కువ మంది క్రీడాకారులు, వీక్షకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. కులగణన సర్వేలో భాగంగా వలంటీర్లతో కలిసి కార్యదర్శులు సచివాలయ పరిధిలోని ప్రజల సమాచారాన్ని సేకరించాలని పేర్కొన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు – నేడు పనుల పురోగతి, ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు.

ప్రణాళికాబద్ధంగా కులగణన సర్వే



మాట్లాడుతున్న స్రవంతి

నెల్లూరు(బారకాసు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి, నగరపాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా ప్రజాప్రతినిధులు సహకరించాలని మేయర్ స్రవంతి కోరారు. కులగణనపై కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజల జీవన స్థాయిని పెంచేందుకు కులగణన అత్యంత కీలకమని చెప్పారు. కులగణన సర్వేలో ప్రజలు తెలిపిన సమాచారాన్ని ఎలాంటి ఆధార పత్రాల ధ్రువీకరణ లేకుండానే నమోదు చేసుకుంటారని పేర్కొన్నారు. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి వెంకటయ్య, అదనపు కమిషనర్ శర్మద, టీపీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర లింగార్చన



నెల్లూరు(బృందావనం): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో సహస్ర లింగార్చనను వేడుకగా శుక్రవారం నిర్వహించారు. ఉభయకర్తలుగా బండి రామ్‌కిషోర్‌రెడ్డి, లక్ష్మి, ప్రసాద్‌రెడ్డి, శిరీష, కుషాల్‌రెడ్డి, కుశ్వంత్‌రెడ్డి వ్యవహరించారు.

కాపుల అభివృద్ధికి కృషి

నెల్లూరు (వేదాయపాళెం): రాయల్ కాప్స్ ఏపీ ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన గంగిశెట్టి నరసింహ నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక చైర్మన్ దేవీనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడారు. కాపుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తామని చెప్పారు.

వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ 2024 – 25 నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నామినేషన్ల స్క్రూటినీని నిర్వహించారు. అధ్యక్షుడిగా దాసరి అనంతరామారావు, కార్యదర్శిగా అరిగెల సాయిరామ్, కోశాధికారిగా గుర్రం సురేంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి వేలూరు రంగారావు తెలిపారు.

మహారుద్రాభిషేకం, వన సమారాధన రేపు



కరపత్రాల ఆవిష్కరణ

నెల్లూరు రూరల్: కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో కొలువైన మహా మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో మహారుద్రాభిషేకం, వన సమారాధన కార్యక్రమాలను ఆదివారం నిర్వహించనున్నామని బ్రాహ్మణ సేవా సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావు పేర్కొన్నారు. ఆలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని బ్రాహ్మణులు తరలిరావాలని కోరారు. సమితి సభ్యులు శ్రీనివాసమూర్తి, నారాయణరావు, జయలక్ష్మి, పద్మావతి, ప్రతిభారాణి, ప్రసాద్, రాఘవేంద్ర, సుబ్రహ్మణ్యం, శారద, ఆలయ ప్రధానార్చకుడు గంగా ప్రసాద్ పాల్గొన్నారు.

జర్నలిస్టులను ఆదుకోరూ..

నెల్లూరు రూరల్: తుఫాన్ కారణంగా రూరల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జర్నలిస్టులు నష్టపోయారని, వీరిని ఆదుకోవాలని ఏపీ మీడియా ఫెడరేషన్ నేతలు కోరారు. ఈ మేరకు రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గోపీకి వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. జర్నలిస్ట్ కాలనీలో ఓ ఇంటి ప్రహరీ కూలిపోయిందని, విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. నేతలు నయీమ్‌ఖాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.